TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-89 | పేజీలు:-4 | శనివారం 07-03-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## అమెరికా మిలటరీ అసెట్స్ పై ఇరాన్ దాడులు రష్యా ఇంటెలిజెన్స్ సహకారంతోనే!



**అయితే పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రమవుతున్న వేళ, ఇరాన్ కు రష్యా వ్యూహాత్మక మద్దతు ఇస్తోందని తాజాగా ఓ నివేదిక ఇతర లక్ష్యాలపై ప్రయోగించింది" విశ్లేషకులు అభిప్రాయపడుతు ఆదివారం కువైట్?లోని అమెరికన్ సైనిక స్థావరంపై ఇరాన్ డ్రోన్ దాడి**

పశ్చిమాసియాలో మారుతున్న యుద్ధ సమీకరణాలు ఇరాన్?కు రష్యా వ్యూహాత్మక మద్దతు- అమెరికా సైనిక స్థావరాలు, యుద్ధనౌకల సమాచారం ఇరాన్ కు చేరవేత అంతా రియల్ టైమ్ లోనే! పశ్చిమాసియాలో యుద్ధ సమీకరణాలు చాలా మారిపోతున్నాయి. ఇరాన్ కు రష్యా వ్యూహాత్మక మద్దతు ఇస్తోందని తాజాగా ఓ నివేదిక పేర్కొంది. అమెరికా యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలు, సైనిక స్థావరాల గురించి ఇరాన్?కు రష్యా 'రియల్? టైమ్ ఇంటెలిజెన్స్'? సహకారం అందిస్తోందని తెలిపింది. యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతున్న వేళ, అమెరికా దళాలను ఇరాన్? టార్గెట్? చేసేందుకు, ఇది ఎంతో సహాయపడే అవకాశం ఉందని పేర్కొంది. - మిగతా 2 లో

## ఇరాన్‌లో భూగర్భ క్షిపణి నగరాలు అవే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ దాడులు!

- ఇరాన్ లో ఏకంగా 6వేల క్షిపణులు ఉన్నాయని అంచనా
- మరి వాటిని అమెరికా, ఇజ్రాయెల్?లు నాశనం చేయగలవా
- ఇరాన్ అత్యంత పకడ్బందీగా నిర్మించుకున్న
- క్షిపణి నగరాల్లో ఇప్పుడు ఏం జరుగుతోంది

టెహ్రాన్ వ్యూహం ఎందుకు విఫలమైంది

- ఇజ్రాయెల్ దాడులకు ప్రధాన లక్ష్యంగా మారాయి
- సుమారు 6,000 వరకు ఉంటాయని స్వతంత్ర విశ్లేషకులు చెబుతున్నారు



అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నుంచి తన ఆయుధ సంపత్తిని కాపాడుకునేందుకు ఇరాన్ వ్యూహాత్మకంగా నిర్మించుకున్న భూగర్భ క్షిపణి నగరాలు ఇప్పుడు ఆ దేశానికే ప్రతికూలంగా మారుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ ఏకపక్ష యుద్ధం ప్రకటించిన కొన్ని రోజులకే ఇరాన్ వ్యూహం- మిగతా 2 లో

## శాసనమండలికి వచ్చిన బొత్సను ఆత్మీయంగా పలకరించిన నారా లోకేశ్



- ఇటీవల అనారోగ్యం పాలైన బొత్స సత్యనారాయణ
- పూర్తి ఆరోగ్యంతో బొత్స సభకు రావడం సంతోషంగా ఉందన్న లోకేశ్
- లోకేశ్ కి ధన్యవాదాలు తెలిపిన బొత్స

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఈరోజు ఒక ఆసక్తికరమైన, ఆరోగ్యకరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఇటీవల వైసీపీ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స - మిగతా 2 లో

## రేపు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు

- ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్
- రేపు ఢిల్లీలో రైసినా డైలాగ్ 2026 సదస్సు
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సాంకేతికత వినియోగం మరియు సుపరిపాలనపై కీలక ఉపన్యాసం చేయనున్న ముఖ్యమంత్రి
- సదస్సుకు హాజరుకానున్న 110 దేశాలకు చెందిన 2,700 మంది అంతర్జాతీయ ప్రతినిధులు
- రియల్ టైమ్ గవర్నెన్స్ సహా ఏపీ మోడల్‌ను ప్రపంచానికి వివరించనున్న చంద్రబాబు




ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని మరోసారి చాటేందుకు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్న పాలనా విధానాలను అంతర్జాతీయ సమాజానికి వివరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్ 2026' సదస్సుకు ఆయన శనివారం హాజరుకానున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో సీఎం పాల్గొని, 'సాంకేతికత - సుపరిపాలన', భవిష్యత్ సవాళ్లు అనే అంశాలపై కీలక ఉపన్యాసం చేయనున్నారు.- మిగతా 2 లో

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

-పవన్ కల్యాణ్



- అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ
- తాజా బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్న పవన్
- వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా - మిగతా 2 లో


## అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయను

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదన్న ముఖ్యమంత్రి
- మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ
- మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్న ముఖ్యమంత్రి




అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయనని, అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును ముఖ్యమంత్రి

## ఆరు జిల్లాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం, ఆరెంజ్ అలర్ట్ జారీ




- తెలంగాణలో ముందుగానే ముదిరిన ఎండలు.. ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- ములుగు జిల్లాలో 39 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
- ఉత్తర భారతం నుంచి వీస్తున్న వేడి గాలులే కారణమని వెల్లడి
- మధ్యాహ్నం బయటకు రావొద్దని ప్రజలకు నిపుణుల సూచన

తెలంగాణలో వేసవి తన ప్రతాపాన్ని ముందుగానే చూపిస్తోంది. మార్చి నెల ప్రారంభంలోనే సూర్యుడు భగభగ మండుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. సాధారణంగా

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు

హరీశ్ రావు



- కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు
- గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా చెత్తబుట్టల్లోనే ఉన్నాయని వెల్లడి
- రైతు భరోసా ఇవ్వకుండా అన్నదాతలను నడిరోడ్డుపైకి తెచ్చారని ఆగ్రహం
- పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పాకులాడుతున్నారని మండిపాటు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని, ఇది ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపు 800 రోజుల పాలనలో (రెండున్నరేళ్లు) చేసిందేమీ లేక, - మిగతా 2 లో

## ఇరాన్‌తో యుద్ధం రోజుకు రూ.8,000 కోట్లు ఖర్చు చేస్తున్న అమెరికా


- యుద్ధాల కారణంగా కొన్ని దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి
- యుద్ధం మొదలైన మొదటి 100 గంటల్లోనే అమెరికా 3.7 బిలియన్ డాలర్లు
- అదనంగా 3.1 బిలియన్ డాలరు
- ఫైటర్ విమానాల కోసం కూడా భారీగా ఖర్చు
- ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా ఇరువైపులా భారీ నష్టం




ఏ రెండు దేశాల మధ్య యుద్ధమైనా.. ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా ఇరువైపులా భారీ నష్టం ఉంటుంది. అందులోనూ యుద్ధం కోసం భారీగా నిధులు ఖర్చు చేయాలి. యుద్ధాల కారణంగా కొన్ని దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి కూడా. ఇప్పుడు ఇదంతా ఎందుకూ అంటే ప్రస్తుతం జరుగుతున్న ఇరాన్ యుద్ధం కోసం అమెరికా భారీగా ఖర్చు పెడుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి సంబంధించి అధికారిక సమాచారం బయటకు రాదు. కానీ, అమెరికాలోని వాషింగ్టన్‌కు చెందిన- మిగతా 2 లో

## యుద్ధంతో చిక్కుకున్న నౌకలు

### మహారాష్ట్రలో రైతన్నల అవస్థలు



ఇరాన్-అమెరికా యుద్ధం పరిధి రోజురోజుకూ పెరుగుతున్నది. గత ఏడెనిమిది రోజులుగా ఇరాన్ సమీపంలోని హెర్మూజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో 3,200 కార్గో నౌకలు చికుకుపోయాయి. పుణె, నాసిక్ సహా మహారాష్ట్ర నుంచి ద్రాక్ష, అరటి పండ్లు, ఉల్లిపాయలు, బియ్యం, కూరగాయలను తీసుకెళ్లే దాదాపు 70 నుంచి 80 కార్గో షిప్‌లు ఉన్నాయి. ఈ నౌకల్లోని వివిధ వ్యవసాయ ఉత్పత్తుల విలువ దాదాపు రూ.3,500 కోట్లు. యుద్ధం కారణంగా రైతుల ఆదాయానికి ముప్పు ఏర్పడింది. నష్టాలను నివారించడానికి, రెండు రోజుల్లో ఉరణ్, జేఎన్పీటి ఓడరేవుల నుంచి సుమారు 450 కంటైనర్లు నాసిక్‌కు తిరిగి వచ్చాయి. ఎగుమతిదారులు మలేషియా, ఇండోనేషియాకు కొన్ని వస్తువులను పంపడానికి ప్రయత్నించడం ప్రారంభించారు.- మిగతా 2 లో

# ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు

**మొదటిపేజీ తరువాయి** – ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన లక్షలాది దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ దరఖాస్తులకే దిక్కులేదని, ఇప్పుడు మళ్లీ పది వారాల పాటు పది రకాల కార్యక్రమాలంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలనా వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాముల నుంచి తప్పించుకునేందుకే ఈ 'డైవర్షన్ ప్లాన్' రచించారని మండిపడ్డారు. మీ పాలనలో సగం కాలం పూర్తయినా ఇంకా ఎన్ని రోజులు ప్రచారాలతో నెట్టుకొస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల దయనీయ స్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పంట కోతల సమయం వచ్చినా ఈ సీజన్ రైతు భరోసా ఇవ్వలేదని, గత సీజన్ పంట బోనస్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం యూరియా కూడా సరఫరా చేయలేక అన్నదాతలను నడిరోడ్డు మీదకు ఈడ్చారని, నమ్మించి గొంతుకోసిన ఈ మోసాల గురించి ఇప్పుడు గ్రామసభల్లో రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అలాగే యువతకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్ లెస్' క్యాలెండర్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో లూటీకి ప్రాధాన్యత ఇస్తూ, నోటిఫికేషన్లను గాలికి వదిలేశారని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మూలనపడ్డాయని, ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి అంటూ ప్రభుత్వం పేర్లు గొప్పగా చెబుతున్నా.. వాస్తవానికి ఆసుపత్రుల్లో మందులు లేక, బడుల్లో వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, పారిశుద్ధ్యం నిర్వహించడం కనీస బాధ్యత అని, దానిని కూడా ఒక ఈవెంట్‌లా మార్చుకోవడం, గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోలార్ విద్యుత్, పర్యావరణం, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పాలనను గాలికి వదిలి పబ్లిసిటీ గారడీలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు హెచ్చరించారు.

# రేపు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు...

**మొదటిపేజీ తరువాయి** – ప్రపంచం దృష్టిని ఆకర్షించే వేదిక ప్రపంచ రాజకీయాలు, అంతర్జాతీయంగా మారుతున్న ఆర్థిక వ్యవస్థపై చర్చించేందుకు అత్యున్నత వేదికగా 'రైసినా డైలాగ్'కు గొప్ప పేరుంది. 2016 నుంచి ఏటా నిర్వహిస్తున్న ఈ సదస్సు.. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 'మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్' తరహాలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈసారి జరుగుతున్న 11వ ఎడిషన్ సదస్సులో దాదాపు 110 దేశాలకు చెందిన 2,700 మంది ప్రతినిధులు పాల్గొంటుండటం విశేషం. వివిధ దేశాల అధినేతలు, మంత్రులు, అత్యున్నత సైనిక అధికారులు, విధానకర్తలు, మేధావులు ఒకే వేదికపై గ్లోబల్ వ్యూహాలను చర్చించనున్నారు. ఈ ఏడాది ఈ సదస్సును సంస్కార, అన్వేషణ, సమన్వయం, పురోగతి అనే ఆసక్తికరమైన థీమ్‌తో నిర్వహిస్తున్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఈ సదస్సులో ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు.

### సీఎం పర్యటన వివరాలు

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు రేపు (మార్చి 7) ఉదయం 10.50 గంటలకు విజయవాడ నుంచి విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ వేదికగా జరిగే 'రైసినా డైలాగ్ 2026' సెషన్‌లో పాల్గొంటారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన తిరిగి అమరావతికి పయనమవుతారు.

### ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ప్రసంగం

దేశంలోనే అభివృద్ధి పథాన నడుస్తున్న రాష్ట్రంగా ఏపీలో అమలు చేస్తున్న సుపరిపాలన, డిజిటల్ విప్లవం గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో సవివరంగా చెప్పనున్నారు. ప్రధానంగా రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా సామాన్య ప్రజలకు పౌరసేవలను ఎంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నారో వివరించనున్నారు. పాలనకు సాంకేతికతను జోడించి ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, సంపద సృష్టి, 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి అంశాలపై తన సుదీర్ఘ అనుభవాలను అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకోనున్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల కేంద్రంగా, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న దార్శనిక నిర్ణయాలను ప్రపంచ దేశాల ముందు ఉంచనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎకోసిస్టమ్, భారీ డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ కారిడార్ల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించనున్నారు. పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని మార్చేందుకు చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియజేయనున్నారు.

# శాసనమండలికి వచ్చిన బొత్సను ఆత్మీయంగా పలకరించిన నారా లోకేశ్

**మొదటిపేజీ తరువాయి** – సత్యనారాయణ స్వల్ప అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. అనారోగ్యం నుంచి కోలుకున్న ఆయన ఈరోజు సభకు హాజరయ్యారు. బొత్స సభలోకి రాగానే మంత్రి నారా లోకేశ్ ఎంతో ఆత్మీయంగా స్పందిస్తూ, 'బొత్స సత్యనారాయణ గారు నమస్కారం' అంటూ పలకరించారు. తొలుత బొత్స గమనించకపోవడంతో, మండలి చైర్మన్ మోషేను రాజు జోక్యం చేసుకుని మంత్రి మిమ్మల్ని పలకరిస్తున్నారని తెలియజేశారు. "గురువుగారు (బొత్స) చిన్న అనారోగ్య సమస్యతో బాధపడ్డారు. ఆయన మళ్ళీ పూర్తి ఆరోగ్యంతో సభకు రావడం చాలా సంతోషంగా ఉంది" అని లోకేశ్ అన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ కి బొత్స ధన్యవాదాలు తెలిపారు. రాజకీయంగా వైరిపక్షాలైనప్పటికీ, వ్యక్తిగత ఆరోగ్యం విషయంలో లోకేశ్ చూపిన ఈ గౌరవం సభలో అందరినీ ఆకట్టుకుంది. మా పిల్లలు బంగారం.. బాలికలను మెచ్చుకున్న మంత్రి లోకేశ్ బంగారం, నగదుతో దొరికిన పర్సును పోలీసులకు అప్పగించిన విద్యార్థినులు వెంకటగిరి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఐదుగురు బాలికల నిజాయతీ విద్యార్థినుల నీతిని మెచ్చుకుంటూ పోస్ట్ చేసిన మంత్రి నారా లోకేశ్‌వారి ప్రవర్తన విద్యాశాఖ గౌరవాన్ని పెంచిందని కొనియాడిన మంత్రి తిరుపతి జిల్లా వెంకటగిరిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు తమ నిజాయతీని చాటుకున్నారు. దారిలో దొరికిన బంగారం, నగదు ఉన్న పర్సును పోలీసులకు అప్పగించి ఆదర్శంగా నిలిచారు. ఈ విద్యార్థినులను రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే... వెంకటగిరి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న బి. గురుప్రియ, బి. గీతిక, ఎం. గీతిక (8వ తరగతి), పద్మశ్రీ (6వ తరగతి), హేమలత (7వ తరగతి) గురువారం సాయంత్రం పాఠశాల ముగిశాక ఇంటికి బయలుదేరారు. ఎస్‌బీఐ బ్యాంకు వద్ద బస్సు కోసం ఎదురుచూస్తుండగా వారికి ఒక పర్సు కనిపించింది. దాన్ని తెరిచి చూడగా అందులో బంగారం, నగదు ఉండటంతో ఏమాత్రం ఆలోచించకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై స్వరూపకు అప్పగించారు. అనంతరం బస్టాప్‌కు తిరిగి రాగా, పర్సు పోగొట్టుకున్న మహిళ అక్కడ వెతుకుతూ కనిపించింది. విషయం చెప్పి ఆమెను కూడా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. పోలీసులు వివరాలు నిర్ధారించుకుని ఆ పర్సును సదరు మహిళకు అందజేశారు. ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "నిజాయతీలో మా పిల్లలు బంగారం" అని కొనియాడారు. "చిన్న వయసులోనే మీ నీతివంతమైన ప్రవర్తన ఆదర్శంగా నిలిచింది. మీ నిజాయతీ మన విద్యాశాఖ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసింది. మీకు ఎల్లప్పుడూ అండగా ఉండే అన్నగా నేను గర్విస్తున్నాను" అంటూ మంత్రి లోకేశ్ విద్యార్థినులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# అమెరికా మిలటరీ అసెట్స్ పై ఇరాన్ దాడులు రష్యా ఇంటెలిజెన్స్ సహకారంతోనే!

**మొదటిపేజీ తరువాయి** – ఓ ప్రముఖ అమెరికన్ పత్రిక కథనం ప్రకారం, పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికా యుద్ధ నౌకలు, విమానాలు, ఇతర సైనిక స్థావరాల సమాచారాన్ని ఇరాన్?కు రష్యా చేరవేసిందని ముగ్గురు అధికారులు వెల్లడించారు. అయితే విషయం చాలా సున్నితమైనది కావడంతో వారు తమ వివరాలను బహిరంగంగా వెల్లడించలేదని సదరు పత్రిక పేర్కొంది. అయితే పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రమవుతున్న వేళ, అమెరికా ప్రధాన ప్రత్యర్థి అయిన రష్యా పరోక్షంగా ఇరాన్?కు సహకరిస్తుందని రిపోర్ట్ రావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

### ఇంటెలిజెన్స్ షేరింగ్?

"రష్యా తమ మిత్రదేశమైన ఇరాన్?కు ఎంత మేరకు సహకారం అందిస్తోంది అనే విషయంలో స్పష్టత లేదు. అయితే యుద్ధం ప్రారంభంలోనే ఇరాన్ నేరుగా అమెరికా దళాలను కనిపెట్టే శక్తిని చాలా వరకు కోల్పోయింది. కానీ ఇప్పటికీ అమెరికాకు చెందిన యుద్ధవిమానాలు, నౌకలు, స్థావరాలపై ఇరాన్ అత్యంత కచ్చితత్వంతో దాడులు చేయగలుగుతోంది. దీనికంతటికీ రష్యా రియల్ టైమ్? ఇంటెలిజెన్స్ సహకారమే కారణం. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఇరాన్ వేల సంఖ్యలో వన్?-వే ఎటాక్ డ్రోన్లను, వందల కొద్దీ క్షిపణులను అమెరికా సైనిక స్థావరాలపై, రాయబార కార్యాలయాలపై, ఇతర లక్ష్యాలపై ప్రయోగించింది" విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### అమెరికాకు భారీ నష్టం!

ఆదివారం కువైట్?లోని అమెరికన్ సైనిక స్థావరంపై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. దీనితో ఆరుగురు అమెరికన్ సైనికులు మరణించారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై కార్నెగీ ఎండోమెంట్ ఫర్? ఇంటర్నేషనల్? పీస్? వద్ద పనిచేస్తున్న రష్యా సైనిక నిపుణురాలైన దారా మసికోట్ మాట్లాడారు. "అమెరికాకు చెందిన రాడార్ వ్యవస్థలు వంటి మౌలిక సదుపాయాలపై ఇరాన్ చాలా కచ్చితమైన దాడులు చేసింది. వారు ముందే వాటిని టార్గెట్ చేయగలుగుతున్నారు. అంతేకాదు అమెరికా కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలను దెబ్బతీస్తున్నారు" అని ఆమె అన్నారు. కాగా, సౌదీ అరేబియా రాజధాని రియాద్?లో ఉన్న అమెరికా రాయబార కార్యాలయం (సీఐఏ స్టేషన్?)పై కూడా ఇటీవల ఇరాన్ దాడిచేసింది.

### లక్షిత దాడులు

'రష్యాకు చెందిన అధునాతన శాటిలైట్? (ఉపగ్రహ) సామర్థ్యాలు ఇరాన్?కు లభిస్తున్నాయి. అందుకే దాని లక్షిత దాడుల సామర్థ్యం గణనీయంగా పెరిగిందని నిపుణులు భావిస్తున్నారు. వాస్తవానికి ఇరాన్ వద్ద చాలా పరిమిత సంఖ్యలో మాత్రమే సైనిక గ్రేడ్? ఉపగ్రహాలు ఉన్నాయి. కానీ రష్యా అందించే శాటిలైట్ చిత్రాలు వారికి ఎంతో ఉపయోగడుతున్నాయి. ఉక్రెయిన్?తో యుద్ధం చేస్తున్న రష్యా, తన ఇంటెలిజెన్స్?, టార్గెటింగ్ సామర్థ్యాలను మరింత మెరుగుపరుచుకుంది' అని నిపుణులు చెబుతున్నారు.

### రష్యా-ఇరాన్ బంధం


హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ బెల్ఫర్ సెంటర్?కు చెందిన నికోల్ గ్రాజ్వెస్కి, ఇరాన్? ప్రతీకార దాడుల నాణ్యత బాగా మెరుగుపడిందని అన్నారు. "టెహ్రాన్ గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకొని దాడులు చేయగలుగుతోంది. ముఖ్యంగా అమెరికా, దాని మిత్రదేశాల రక్షణ వ్యవస్థలను అధిగమిస్తోంది. ఇందుకు రష్యాకు చెందిన ఉన్నత, అధునాతన ఇంటెలిజెన్సే కారణం" అని అన్నారు.

### స్పందించని సీఐఏ, పెంటగాన్?

అయితే ఇరాన్?కు రష్యా సహకారం అందిస్తోందనే ఈ రిపోర్టుపై స్పందించడానికి సీఐఏ, పెంటగాన్ నిరాకరించాయి. వైట్? హౌస్ ప్రతినిధి అన్నా కెల్లీ కూడా రష్యా సహాయం గురించి నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ అమెరికా సైనిక చర్యలు ఇరాన్ సామర్థ్యాలను బలహీనపరుస్తాయి అని అన్నారు. 'ఇరానియన్ పాలన పూర్తిగా అణిచివేయబడుతోంది. వారి బాలిస్టిక్ క్షిపణులు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. వారి నౌకాదళం తుడిచిపెట్టుకుపోతోంది. వారి ఉత్పత్తి సామర్థ్యం కూడా హరించుకుపోతోంది. వారి మద్దతుదారులు కనీసం పోరాడలేకపోతున్నారు' అని ఆమె అన్నారు. కాగా, ఇంతకు ముందు అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెట్ మాట్లాడుతూ, 'రష్యా, చైనాలు ఇక్కడ పెద్దగా ప్రభావం చేపే అవకాశం లేదని' అని అన్నారు. మరోవైపు చైనా నేరుగా ఇరాన్?కు సైనిక సాయం చేస్తున్నట్లు లేదని ఇద్దరు ఇంటెలిజెన్స్? అధికారులు కూడా చెబుతున్నారు.

### యుద్ధం వద్దు!

వాస్తవానికి రష్యా పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణలను ఖండించింది. వెంటనే దీనిని ముగించాలని పిలుపునిచ్చింది. ఇరాన్?పై జరిగిన దాడిని, 'ప్రేరేపించకుండా, అమెరికా, ఇజ్రాయెల్?లు చేస్తున్న సాయుధ దురాక్రమణ'గా అభివర్ణించింది. వాస్తవానికి ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఇరాన్, చైనా, ఉత్తర కొరియాలు రష్యాకు వివిధ రూపాల్లో సైనిక సహకారాన్ని అందించాయి. అదే సమయంలో అమెరికా నేరుగా ఉక్రెయిన్?కు ఆయుధాలతోపాటు, ఇంటెలిజెన్స్? సహకారం కూడాఅందించింది. నిజానికి ఉక్రెయిన్ నగరాలపై దాడికి రష్యా ఉపయోగిస్తున్న వన్?-వే ఎటాక్? డ్రోన్?లను ఇరాన్ అందించింది. అందుకే రష్యా ఇప్పుడు ఇరాన్?కు ఇంటెలిజెన్స్ సహకారం అందిస్తోంది. అయినప్పటికీ పశ్చిమాసియాలో జరుగుతున్న ఈ భీకర యుద్ధంలో రష్యా నేరుగా ప్రవేశించే అవకాశం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే రష్యా కేవలం ఉక్రెయిన్?పైనే దృష్టి సారించింది. వ్యూహాత్మకంగా వారికి ఉక్రెయినే మొదటి ప్రాధాన్యత అని నిపుణులు చెబుతున్నారు.



# 4 వారాలపాటు న్యూస్ టీవీ రేటింగ్స్ నిలిపివేత

**యుద్ధంపై సంచలనాత్మక కథనాలపై కేంద్రం ఆగ్రహం**

**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలో ఘర్షణలు తీవ్రరూపం దాలుస్తున్న నేపథ్యంలో న్యూస్ చానళ్లకు నాలుగు వారాల పాటు టెలివిజన్ రేటింగ్ పాయింట్స్(టీఆర్‌పీ) నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఆదేశించింది. ఇజ్రాయెల్-ఇరాన్ ఘర్షణలకు సంబంధించి సంచలనాత్మక, కల్పిత రిపోర్టింగ్‌పై ఆందోళన వ్యక్తం చేస్తూ కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార ప్రసార శాఖ ఈ ఆదేశాలు జారీచేస్తూ ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించే వార్తా కథనాలను అనేక న్యూస్ చానళ్లు ప్రసారం చేస్తున్నట్లు తాము గమనించామని పేర్కొన్నది. యుద్ధ ప్రభావిత ప్రాంతాలతో సంబంధం ఉన్న తమ బంధువులు, స్నేహితులు లేదా వృత్తిపరమైన సంబంధాలు ఉన్న వ్యక్తులకు ఇటువంటి సంచలనాత్మక, ఊహాజనిత కథనాలు ఆందోళన కలిగించే అవకాశం ఉందని కేంద్రం పేర్కొన్నది. సున్నితమైన అంతర్జాతీయ పరిణామాలు సంభవిస్తున్న కాలంలో బాధ్యతారహిత రిపోర్టింగ్ వీక్షకుల్లో ఆందోళన కలిగిస్తుందని తెలిపింది.

# అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయను

**మొదటిపేజీ తరువాయి** – ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే సన్న బియ్యం ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫామ్ హౌస్‌లో పడుకునే వారికి పేదవారి కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. మన ప్రాంతాన్ని మనం అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అందర్నీ కలుపుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

# ఆరు జిల్లాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం, ఆరెంజ్ అలర్ట్ జారీ

**మొదటిపేజీ తరువాయి** – మార్చి మూడో వారం తర్వాత పెరిగే ఎండల తీవ్రత, ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే మొదలైంది. ఈ ఏడాదిలో తొలిసారిగా నిన్న ములుగు జిల్లా మంగపేటలో గరిష్ఠంగా 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్‌లలోనూ 38.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. గత రెండ్రోజులుగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా 2.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ రాబోయే రోజులకు సంబంధించి కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ రాష్ట్రంలోని 6 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. మిగిలిన 27 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు ప్రకటించారు. ఈ వారంలో చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1 నుంచి 1.5 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం నుంచి తెలంగాణ వైపు పొడి, వేడి గాలులు వీస్తుండటమే ఈ తీవ్రతకు ప్రధాన కారణమని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటంతో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం పూట అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని చెబుతున్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, అనారోగ్యంతో బాధపడేవారు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, వారు మరింత జాగ్రత్తగా చల్లని ప్రదేశాల్లో ఉండాలని సూచించారు.

# ఇరాన్‌తో యుద్ధం రోజుకు రూ.8,000 కోట్లు ఖర్చు చేస్తున్న అమెరికా

**మొదటిపేజీ తరువాయి** – సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐఎస్) అనే సంస్థ నివేదిక ప్రకారం అమెరికరా ఈ యుద్ధం కోసం భారీగా ఖర్చు చేస్తోంది. శుక్రవారం నాటికి ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమై వారం రోజులు అవుతోంది. ఇన్ని రోజులు యుద్ధంపై చేసిన ఖర్చుపై అంచనాల్ని ఈ నివేదిక వెల్లడించింది. యుద్ధం మొదలైన మొదటి 100 గంటల్లోనే అమెరికా 3.7 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అలాగే ఈ వారం రోజులపాటు సగటున రోజుకు 900 మిలియన్ డాలర్లు ఖర్చైంది. అంటే మన కరెన్సీలో రోజుకు రూ.8,300 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఇప్పటికే వాడిన ఆయుధాల స్థానంలో కొత్తవి రూపొందించేందుకు భారీగా ఖర్చవుతుంది. అదనంగా 3.1 బిలియన్ డాలర్లు అవసరం. రోజుకు 758 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాల్ని యుద్ధంలో వినియోగిస్తున్నారు. ఫైటర్ విమానాల కోసం కూడా భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ ఖర్చు రక్షణ శాఖకు కేటాయించిన బడ్జెట్‌కు అదనం. అంటే ఈ నిధుల కోసం అమెరికా రక్షణ శాఖ మళ్లీ నిధుల్ని అడగాల్సి ఉంటుంది. దీనికి అమెరికన్ కాంగ్రెస్ ఆమోదం తెలపాలి. అయితే, ఇది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెట్టొచ్చు. అదనంగా నిధులు కోరితే ప్రతిపక్షం వ్యతిరేకించవచ్చు. కానీ, నిధులు లేకపోతే యుద్ధాన్ని కొనసాగించడం కూడా కష్టమవుతుంది. ఇప్పటికే అమెరికా ప్రజల్లో ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, చమురు ధరల పెరుగుదల, జీవన వ్యయం పెరగడం వంటి వాటిపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలు ట్రంప్‌కు ఇబ్బందిగా మారొచ్చనేది విశ్లేషకుల అంచనా.

# జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సామాజిక భద్రతా పెన్షన్ల కోసమే రూ. 33 వేల కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల వల్ల డిస్కంలకు రూ. 12,250 కోట్ల నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ట్రూడౌన్' పేరిట ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని పవన్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల అప్పులను, రూ. 35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని విమర్శించారు. ఇందులో ఇప్పటికే రూ. 25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడం వల్ల రూ. 8,700 కోట్ల కేంద్ర నిధులు నిరుపయోగమయ్యాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని వివరించారు. "నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు.. భావితరాల కోసం" అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, బడ్జెట్‌లో భావితరాల బాగు కోసం సీఎం చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

# ఇరాన్?లో భూగర్భ క్షిపణి నగరాలు- అవే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ దాడులు!

**మొదటిపేజీ తరువాయి** – బెడిసికొట్టినట్లు కనిపిస్తోంది. భారీ భూగర్భ బంకర్ల నుంచి బయటకు వస్తున్న క్షిపణి లాంచర్లనే లక్ష్యంగా చేసుకుని అగ్రరాజ్యం, ఇజ్రాయెల్ బాంబులతో విరుచుకుపడుతున్నాయి. ఇరాన్ అత్యంత పకడ్బందీగా నిర్మించుకున్న క్షిపణి నగరాల్లో ఇప్పుడు ఏం జరుగుతోంది? టెహ్రాన్ వ్యూహం ఎందుకు విఫలమైంది? ఈ కథనంలో చూద్దాం.

### అమెరికా టార్గెట్? అదే!

ఇరాన్ దశాబ్దాలుగా ఎంతో పకడ్బందీగా నిర్మించుకున్న భూగర్భ బంకర్లు ఇప్పుడు అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రధాన లక్ష్యంగా మారాయి. తమ వద్ద ఉన్న అతిపెద్ద భూగర్భ కేంద్రాన్ని ప్రపంచానికి చూపిస్తూ 2025 మార్చిలో ఇరాన్ ఓ వీడియోను విడుదల చేసింది. కిటికీలు లేని పొడవైన భూగర్భ కారిడార్లలో క్షిపణులను మోసుకెళ్లే ట్రక్కులను ఆ దేశ సీనియర్ కమాండర్లు పరిశీలిస్తున్న దృశ్యాలు అందులో ఉన్నాయి. ఆ వీడియో ఎక్కడ తీశారన్నది మాత్రం అప్పట్లో గోప్యంగా ఉంచారు. ఇప్పుడు ఆ ఆయుధాగారాలే ఇరాన్‌కు అతిపెద్ద సవాలుగా మారాయి. ప్రస్తుతం ఇరాన్‌లోని డజన్ల కొద్దీ భారీ స్థావరాలపై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు, డ్రోన్లు నిరంతరం చక్కర్లు కొడుతున్నాయి. క్షిపణులను ప్రయోగించేందుకు భూగర్భం నుంచి లాంచర్లు బయటకు రాగానే వాటిపై ముప్పేట దాడి చేస్తున్నాయి. అమెరికా భారీ బాంబర్ల దాడులతో ఇరాన్ ఆయుధాలు కొన్ని చోట్ల భూగర్భంలోనే చిక్కుకుపోయినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఇరాన్ దక్షిణ నగరమైన షిరాజ్ సమీపంలోని స్థావరాలతో పాటు ఇస్ఫహాన్, తబ్రిజ్, కెర్మాన్‌షా సమీపంలోని స్థావరాలపై దాడులు జరిగినట్లు ఇటీవల తీసిన శాటిలైట్ చిత్రాల ద్వారా స్పష్టమవుతోంది. దాడికి గురైన స్థావరాలన్నీ భూగర్భంలో ఉన్నప్పటికీ, వాటి పైభాగంలో ఉన్న భవనాలు, ప్రవేశ ద్వారాలు, రోడ్ల ద్వారా వాటిని సులభంగా గుర్తించి దాడులు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఇరాన్ అంచనాలకు భిన్నంగా ఉన్నాయి. లాంచర్లను బయటకు తీసుకురాకుండా నేరుగా భూగర్భ బంకర్ల నుంచే క్షిపణులను ప్రయోగించేందుకు కొన్ని స్థావరాల వద్ద ఇరాన్ సైన్యం భూగర్భ గోతులను నిర్మించింది. దక్షిణ ఇరాన్‌లోని ఖోర్మూజ్ పట్టణం సమీపంలో ఉన్న ఒక స్థావరంలో ఇటువంటి సామర్థ్యాలున్న తొమ్మిది భూగర్భ గోతులు ఉన్నట్లు అమెరికా సైనిక మాజీ నిపుణుడు కాలిన్ డేవిడ్ వెల్లడించారు. ఇవి పర్షియన్ గల్ఫ్ వైపు చూసేలా పర్వతాల వాలులో తవ్విన లోతైన గుంతలు. పదే పదే ఈ గోతులను వినియోగించడంలో ఉన్న సాంకేతిక ఇబ్బందుల వల్ల భూగర్భ ప్రయోగ కేంద్రాల ఆలోచనను ఇరాన్ దాదాపుగా విరమించుకుందని వాషింగ్టన్‌కు చెందిన సీఎన్ఏ కార్పొరేషన్ విశ్లేషకులు చెబుతున్నారు.

### ఇరాన్ ను తక్కువ అంచనా వేయలేం!

ఇజ్రాయెల్, అమెరికా దాడుల నుంచి రక్షించుకునేందుకు యుద్ధం ప్రారంభం కావడానికి ముందే ఇరాన్ అప్రమత్తమైంది. కొన్ని క్షిపణులను, లాంచర్లను బంకర్ల నుంచి బయటకు తరలించి ఉండవచ్చని, తద్వారా వాటిని చెదరగొట్టి దాడుల నుంచి రక్షించుకోవాలని భావించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌కు ఉన్న భారీ భూగర్భ స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేసే బంకర్-బస్టింగ్ బాంబులు అమెరికా ఆయుధాగారంలో పరిమితంగానే ఉన్నాయి. అందుకే, లాంచర్లు బయటకు రాగానే ప్రవేశ ద్వారాల వద్దే ధ్వంసం చేసే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. క్షిపణులను అడ్డుకునే ఎయిర్-డిఫెన్స్ ఇంటర్‌సెప్టార్ల నిల్వలు అయిపోకముందే, టెహ్రాన్ ప్రయోగ సామర్థ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని వాషింగ్టన్ భావిస్తోంది. తాజా దాడుల ప్రభావంతో ఇరాన్ నుంచి బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్ల ప్రయోగాలు తగ్గుముఖం పట్టాయని ఇజ్రాయెల్, అమెరికా అధికారులు ధ్రువీకరిస్తున్నారు. సుదీర్ఘకాలం సాగే యుద్ధం కోసం ఇరాన్ ఉద్దేశపూర్వకంగానే తన ఆయుధ నిల్వలను ఆదా చేసుకుంటున్నట్లు కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్ క్షిపణి నిల్వలపై భిన్నమైన అంచనాలున్నాయి. యుద్ధానికి ముందు ఇరాన్ వద్ద 2,500 క్షిపణులు ఉండొచ్చని ఇజ్రాయెల్ అంచనా వేయగా, సుమారు 6,000 వరకు ఉంటాయని స్వతంత్ర విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్ వద్ద మిగిలి ఉన్న ఈ ఆయుధ సంపత్తే భవిష్యత్తులో ఈ యుద్ధం ఏ మలుపు తిరుగుతుందన్నది నిర్ణయించనుంది.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
శనివారం 07-03-2026

## డాక్టర్ గుమ్మడి కిరణ్, స్వప్నల గారాలపట్టి నక్షత్రతో స్నేహితులు, శ్రేయోభిలాషులు

శుభకరం.. సంతోషకరం..

చిన్నారి నక్షత్ర నామకరణం.

కనులపండువగా కిరణ్, స్వప్నల గారాలపట్టి నేమింగ్ సెర్మణి



కూకట్పల్లి ప్రతినిధి, **మార్చి 06 నిజం న్యూస్:** శ్రేష్ఠ ఐ క్లినిక్ అధినేత, డాక్టర్ గుమ్మడి కిరణ్,స్వప్నల న్యూ బోర్న్ బేబీ నామకరణం కూకట్‌పల్లి బాలాజీనగర్‌లోని స్వగృహంలో అంగరంగ వైభవంగా జరిగింది. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యుల సమక్షంలో చిన్నారికి నక్షత్ర అని నామకరణం చేశారు. చిన్నారితో పాటు ఆమె పేరు కూడా అందంగా ఉందని అతిథులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. నిండునూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభిలాషించారు.నక్షత్ర తల్లిదండ్రులు కిరణ్, స్వప్నలకు శుభాకాంక్షలు తెలిపారు. అతిథులకు నాన్‌వెజ్ వంటకాలతో చిన్నారి తల్లిదండ్రులు ఆతిథ్యం ఇచ్చారు. ఆహ్వానించగానే తమ చిన్నారిని ఆశీర్వదించేందుకు కుటుంబ సభ్యులతో తరలివచ్చిన అతిథులకు, బంధుమిత్రులకు కిరణ్, స్వప్నలు ధన్యవాదాలు తెలిపారు. నామకరణ వేడుక ఆద్యంతం సందడిగా,ఆనందంగా సాగడంపై సంతోషం వ్యక్తం చేశారు.

## కే పి హెచ్ బి లో గృహిణి అదృశ్యం: పోలీసులు దర్యాప్తు



కూకట్పల్లి ప్రతినిధి, **మార్చి 06 నిజం న్యూస్:** మాగంటి ప్రవళిక ఔ/ఆ వై. రామ్ చంద్రకాంత్, వయస్సు: 37 సంవత్సరాలు తన కుటుంబంతో పాటు భావన నివాసం, ఫేజ్ 6, ఖూనదీలో నివసిస్తున్నారు. ఇంతలో, గురువారం, 06.03.2026న ఉదయం 08:30 గంటలకు అతను తన పనికి బయలుదేరాడు, కొంతకాలం తర్వాత అతని కుమార్తె అతనికి ఫోన్ చేసి తన భార్య మాగంటి ప్రవళిక ఔ/ఆ వై. రామ్ చంద్రకాంత్, వయస్సు: 37 సంవత్సరాలు, ప్రాంతం: గృహిణి ఇంటి నుండి బయటకు వెళ్లి తన మొబైల్ ఫోన్‌ను ఇంట్లోనే వదిలిపెట్టిందని తెలియజేసింది. తరువాత, అతను ఇంటికి తిరిగి వచ్చినప్పుడు అతను కనిపించడం లేదని గమనించాడు, అతను అపార్ట్‌మెంట్ సిసిటివి ఫుటేజ్‌ను సేకరించాడు అతని భార్య క్యాబ్‌లో అపార్ట్‌మెంట్ నుండి బయలుదేరినట్లు కనుగొన్నాడు. అందువల్ల, అవసరమైన చర్య తీసుకోవాలని అతను అభ్యర్థించాడు.

## మూసాపేట్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు : తూము వినయ్ కుమార్

ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్: బండి రమేష్




కూకట్పల్లి ప్రతినిధి, **మార్చి 06 నిజం న్యూస్:** రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందులు కొనసాగుతున్నాయి .కాంగ్రెస్ పార్టీ నాయకుడు తూము వినయ్ కుమార్ శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులకు మూసాపేట్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మన దేశంలో పండుగలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. నాయకులు శేరి సతీష్ రెడ్డి , తూమువేణు,గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సునీల్ , నయీం,వాసు, బాలరాజు , శృంజిత్ , పాల్గొన రావు, రమాదేవి ,సుజాత, వాణి, స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలోని నల్లచెరువు పార్కును ప్రారంభించిన ముఖ్యమంత్రి: రేవంత్ రెడ్డి



నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, **మార్చి 06 నిజం న్యూస్:** ఈ నెల 9న కూకట్పల్లి నల్లచెరువు పార్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లను శుక్రవారం ఉన్నతాధికారులు సమీక్షించారు .హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఇతర పోలీసు అధికారులు పార్టీ నాయకులు సమావేశ స్థలాన్ని ఏర్పాట్లను పరిశీలించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్థానిక మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్




కుత్బుల్లాపూర్ ప్రతినిధి, **మార్చి 06 నిజం న్యూస్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రోడ్డ మేస్త్రి నగర్ లోని ఆజి-అలీ- మసీద్ సమీపంలో సయ్యద్ సలీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా ఈరోజు స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ అనేది కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదని స్నేహం, ఐక్యత సోదర భావానికి చిహ్నం అని శాంతి సామరస్యానికి ప్రతిక సమాజంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు.. అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు... అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు... ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన సయ్యద్ సలీం ను శ్రీశైలం గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి, చాంద్ పాషా, పున్న రెడ్డి,ఆరిఫ్, షరీఫ్ తోసిపు, షాంషీర్, నబి ఇతర మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భీమేశ్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని అఖిలపక్షం ధర్నా

డిప్యూటీ తహసీల్దార్ మాధవి కి వినతి పత్రం అందజేత



జడ్చర్ల **మార్చి 06 నిజం న్యూస్:** జడ్చర్ల మండలం నాగసాల గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం చెరువులో పడి మృతి చెందిన భీమేష్ 32 ను జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో తరలించారు. అక్కడ కుక్క శవాన్ని పీకుతున్న సంఘటన జరిగింది తెలిసిందే.ఈ నేపథ్యంలో సంచలనంగా జరిగిన సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జడ్చర్ల అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు బిఆర్ఎస్ , బిజెపి, సిపిఎం,సిపిఐ దళిత కుల సంఘాలు బీసీ కుల సంఘాలు గిరిజన కుల సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు బైఠాయించి దాదాపు గంటన్నర పాటు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్,టౌన్ అధ్యక్షుడు పిట్టల మురళి,దళిత సంఘాల నాయకులు కరాటే శీను, బిజెపి నాయకులు కొంగలి శ్రీకాంత్ యంబి బాలకృష్ణ,బాల్ వర్ధన్ గౌడ్, బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్, హాజరై మాట్లాడారు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన భీమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.50 లక్షలు ప్రభుత్వ ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కోరారు.కుటుంబంలో ఒక్కరికీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలన్నారు. భీమేశ్ కు అమ్మాయి, అబ్బాయి ఉన్నారని వారిని రెసిడెన్షి యల్ పాఠశాల చేర్పించి విద్యను అభ్యసించే విధంగా కృషి చేయాలని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రికి తీరును తప్పుపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న సంఘటనల పై దృష్టి సాధించాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా ఇన్చార్జిగా వున్న జిల్లాలో ఇలాంటి సంఘటన జరగడం ఏంటని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని ఇప్పటివరకు ఎలాంటి హామీ ఇవ్వకుండా పరామర్శించకపోవడం కనీసం పట్టించుకోకపోవడం ఏంటని అడిగారు. వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరిహారం ఇవ్వాలి పేర్కొన్నారు. కాంట్రాక్టర్ గత ఆరు నెలల క్రితమే పోస్టుమార్టం గదిని నిర్మించి ప్రభుత్వానికి అందజేశాడని దానిని ఎందుకు ఉపయోగించుకో లేదని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సంఘటన పై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. అనంతరం జడ్చర్ల డిప్యూటీ తాసిల్దార్ మాధవికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అఖిలపక్ష నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్ ,దేవా,కొండల్,బిసి సేన రాష్ట్ర కార్యదర్శి రఘునందన్ చారి, రమేష్ నాయక్, బిజేపి నాయకులు నాగరాజు,సామల నర్సింహులు, కృష్ణయ్య, వినోద్, తెలుగు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు,

## పెనుబల్లిలో జోరుగా అక్రమ ఇసుక దందా...!

అధికారుల కనుసన్నల్లోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందా ?

ఎందుకు పట్టించుకోని రెవిన్యూ పంచాయతీ పోలీస్ అధికారులు ?

పెనుబల్లి బ్రిడ్జి పునాదుల వద్ద గోతులు... బ్రిడ్జి కూలితే పరిస్థితి ఏంటి ?

అక్రమఅర్జనే ధ్యేయంగా అనుమాతులు లేని ఇసుక వ్యాపారం





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **మార్చి 06 నిజం న్యూస్:** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. ప్రతిరోజు పది ట్రాక్టర్లు ద్వారా ఎస్పి ఆఫీస్ రోడ్డు మీదుగనే పట్టపగలు పదుల సంఖ్యలో కొత్తగూడెం పట్టణంలోకి అక్రమ ఇసుక వ్యాపారం రవాణా జరుగుతుంది.ఏ ఒక్క అధికారి కంటపడకుండానే ఈ అక్రమ ఇసుక వ్యాపారం జరుగుతుందా అని సందేహం వెలిబుచ్చుతున్న ప్రజలు.పాత కొత్తగూడెం నుండి చాతకొండ వెళ్లే మార్గమధ్యలో బ్రిడ్జి పునాదుల వద్ద భారీగా గోతులు తీసి ఇసుకను తోడుతున్నారు దీంతో బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉంది. బ్రిడ్జి కూలితే బాధ్యులెవరు? మాకు ఏమీ సంబంధమే లేనట్టుగా అధికారుల వ్యవహార తీరు ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. పెనుబల్లి పంచాయతీ ఆఫీస్ ముందు నుండి వెళుతున్న ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. పెనుబల్లి గ్రామ పంచాయతీ మొట్టమొదటి పౌరురాలికి తెలిసే వెళ్తుందా అని సందేహం వెలిబుచ్చుతున్న ప్రజలు. పంచాయతీ సెక్రెటరీ ఇసుక రవాణా కొరకు వివరణ కోరగా మా అనుమతి లేకుండానే ఇసుక రవాణా జరుగుతుందని రెవిన్యూ వారికి తెలియజేసిన వారు పట్టించుకోవడంలేదని అన్నారు. ఎవరైనా రెవెన్యూ వారికి తెలియజేస్తే వస్తున్నాం అంటూ ముందస్తుగానే ట్రాక్టర్ యజమానులకు తెలియజేస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. అందరూ చూస్తుండగానే పట్టపగలు కొత్తగూడెం పట్టణంలోకి పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు దూసుకు వస్తున్నాయి. రోడ్లమీద పాదాచారులు వాహనదారులు ఈ ఇసుక ట్రాక్టర్ల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఏ ఒక్క అధికారికి కూడా ఈ అక్రమ ఇసుక రవాణా కనిపించడం లేదా అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట ఇస్తారా లేక అక్రమ ఇసుక రవాణా చేసే వారికి అధికారులు సహకరిస్తారా అన్నది ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రజలు.

## భద్రాచలంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ 287వ జయంతి వేడుకలు...!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, **మార్చి 06 నిజం న్యూస్:** ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణ జనుముడు,బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అడుగుజాడ లో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్ రావు అన్నారు.శుక్రవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనం లో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ ఉత్సవ కమిటీ భద్రాచలం నియోజకవర్గ ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి ఐటీడీఏ పీవో బి. రాహుల్ బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయ ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు.సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని,పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంత సేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని, తల్లిదండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్ధకత చేకూర్చుకోవాలని సూచించేవారని,ఒక సంఘ సంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు, భారతదేశంలో 10 కోట్లకు పై చిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ, గురునానక్ ,గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో,లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని,అటువంటి మహనీయుల కోవకు చెందిన వాడే సంత్ సేవలాల్ మహా రాజ్ అని,మన భారత దేశంలోనే కాక కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు రాజస్థాన్ నుండి తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని,దేశంలోని గోర్ బంజారాలకు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు అని, సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని,మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశాడని ఆయన అన్నారు. బ్రిటిష్ కాలంలో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన మహనీయుడనీ, సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు , సంఘసంస్కర్త, ఆయనను బంజారా లు తమ ఇష్ట దైవంగా పూజిస్తారని, ఆయన ఫిబ్రవరి 15, 1739న అనంతపురం జిల్లాలోని గుత్తి సమీపంలోని సేవాగడ్ (రామచంద్రపురం) లో జన్మించారని, అహింస, శాంతి మరియు మానవత్వాన్ని ఆయన బోధించేవారని, ముఖ్యంగా మూఢనమ్మకాలను విడనాడాలని, పర్యావరణాన్ని ప్రేమించాలని మరియు మహిళలను గౌరవించాలని ఆయన ప్రజలకు హితబోధ చేసేవాడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివ నాయక్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పి వి టి జి అధికారి గన్యా ,బంజారా సంఘం నాయకులు భూక్యా రంగా, లకావత్ వెంకటేశ్వర్లు, బన్సీలాల్, మోహన్ లాల్, గోవింద్, భూక్యా రంజిత్, రాందాస్, భూక్య సాయి కౌశిక్, , నాగులు, వంకుదోత్ కృష్ణ, బిక్ష, సైదులు, శీతల నాయక్, రాందాస్, మోహన్ నాయక్, కోటి, జుంకీలాల్, సీతయ్య నాయక్, మదన్ నాయక్,మదర్, బంసిలాల్ ,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంజారా సోదరులు, సోదరీమణులు,తదితరులు పాల్గొన్నారు.



## దివ్వెల మాధురి, తనూజలపై చట్టపరమైన చర్యలకు పోలీసులకు ఫిర్యాదు






**మార్చి 06 నిజం న్యూస్:** దివ్వెల మాధురి, తనూజ అనే ఇద్దరు వ్యక్తులు నిన్న తిరుమలలో బర్త్ డే వేడుకలు చేసుకున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. తిరుమలలో ఇలాంటి వేడుకలు చేసుకోవడం పూర్తిగా నిషేధించడం జరిగింది. ఆమె ఆ వీడియో చిత్రీకరించి సోషియల్ మీడియాలో పోస్ట్ చేయడం సరైన పద్ధతి కాదు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే టీటీడీ విజిలెన్స్ పోలీసులుకు ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు సదరు ఘటనపై విచారణ చేస్తున్నారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

## సత్యం అంత్యక్రియలకు హాజరై, పాడే మోసిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ, బాసు హనుమంతు నాయుడు.






**మార్చి 06 నిజం న్యూస్:** ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ నాయకుడు, జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ మాజీ సమన్వయకర్త ,బోయ సత్యం నాయుడు, ఆకాల మరణం తో మృతి చెందడంతో శుక్రవారం చిన్న తాండ్రపాడు గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వాళ్లకు ధైర్యం చెప్పి సత్యం పాడేమోసి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోనీ వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రాగన్ టీమ్ ప్లాన్ మామూలుగా లేదుగా!

ఇజ్రాయెల్, అమెరికా మిలిటరీ దాడుల నేపథ్యంలో ఆ ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ, జోర్డాన్‌లో ఉన్న ఇండియన్స్‌కు అఫీషియల్ అడ్వైజరీ జారీ కావడంతో సినీ వర్గాల్లో ఒక్కసారిగా చర్చ మొదలైంది. ముఖ్యంగా ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్టు డ్రాగన్ షూటింగ్ పై ఎన్నో రూమర్లు వినిపించాయి. కానీ రియాలిటీలో సిట్యుయేషన్ మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. పరిస్థితులను ముందే అంచనా వేసిన మేకర్స్ ఎవరి రూట్లోకి ఎవరొచ్చినట్లు? ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, ఎన్టీఆర్-నీల్ సినిమాకు సంబంధించి జోర్డాన్‌లో జరగాల్సిన కీలక షెడ్యూల్‌ను చిత్రబృందం ముందుగానే పూర్తి చేసినట్టు తెలుస్తోంది. అసలు ప్లాన్ ప్రకారం ఈ షెడ్యూల్ మార్చి ఫస్ట్ వీక్ వరకు కొనసాగాల్సి ఉన్నా, పరిస్థితులను ముందే బేరీజు వేసిన చిత్ర యూనిట్ ఫిబ్రవరి 25కే షూటింగ్‌ను ముగించి ఇండియాకు తిరిగొచ్చింది. అంతర్జాతీయ పరిస్థితులు క్షణక్షణం మారుతున్న నేపథ్యంలో ఈ ముందస్తు నిర్ణయం ఇప్పుడు టీమ్‌కు పెద్ద రిలీఫ్‌గా మారింది. హీటెక్కిస్తోన్న సంక్రాంతి టైటిల్స్! భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ప్రాజెక్టుల్లో లాజిస్టిక్స్, భద్రత, వాతావరణం లాంటి అంశాలు కీలకం. ముఖ్యంగా విదేశీ షూటింగ్‌లలో ఒక చిన్న అంతరాయం కూడా కోట్ల రూపాయల నష్టానికి దారితీసే అవకాశం ఉంటుంది. అలాంటి సందర్భంలో ముందుగానే జాగ్రత్తలు తీసుకుని షెడ్యూల్‌ను వేగంగా పూర్తి చేయడం ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్ సామర్థ్యాన్ని చూపిస్తోంది. షూటింగ్ నిలిచిపోయిందని వార్తలు ఇదిలా ఉంటే జోర్డాన్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయన్న వార్తలతో సోషల్ మీడియాలో డ్రాగన్ షూట్ నిలిచిపోయిందని, టీమ్ అక్కడే చిక్కుకుపోయిందని పలు ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. మూవీ ఇప్పటికే కొంత ఆలస్యాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ పరిణామం మరింత ఆలస్యానికి దారి తీస్తుందనే చర్చలు కూడా వినిపించాయి. ~ాశ్రీంశీ =ఘు - దేవుడి బట్టల్లో ఉంటే అలా అడుగుతారా?.. రేణు దేశాయ్ ఫైర్ రూమర్స్ జం రియాలిటీ కానీ డ్రాగన్ మూవీ జోర్డాన్ షూటింగ్ షెడ్యూల్ ఇప్పటికే పూర్తైంది. ఇక ఈ మూవీకి సంబంధించిన బ్యాలెన్స్ షూటింగ్ ఇండియాలోనే జరగాల్సి ఉంది. అంటే ప్రస్తుత పరిస్థితులు ఈ సినిమాపై ఎలాంటి ప్రభావం చూపే అవకాశం లేదని స్పష్టమవుతోంది. ఇలా రూమర్లకు చెక్ పడటమే కాకుండా, యూనిట్ ముందస్తు ప్రణాళిక ఎంత పక్కాగా ఉందో కూడా దీన్ని బట్టి క్లారిటీ వచ్చింది.

# ఓ ఇంతి వ్యథ అంతులేని కథ

త్యాగం.. తెలుగు కథానాయికకు కొత్తకాదు. అహంకారం.. మన హీరోయిన్‌కు వెన్నతో పెట్టిన విద్య. ఈ రెండు గుణాల మేలు కలయికతో ఓ పాత్ర రూపుదిద్దుకుంది. ఆమె త్యాగం నిరుపమానమై.. అందరి జేజేలు అందుకుంది. ఆమె అహంకారం.. నాటి, నేటి అతివకు అలంకారమై నిలిచింది. దర్శకుడు కె.బాలచందర్ సృష్టించిన సరిత పాత్ర... ఇప్పటికీ అక్కడక్కడా తారసపడుతూనే ఉంటుంది. పుట్టెడు సంసారాన్ని

పట్టెడు జీతంతో నెట్టుకొచ్చిన పడతి వ్యథను.. సరిగ్గా యాభై ఏండ్ల కిందట 'అంతులేని కథ'గా ఆవిష్కరించాడు ఆ దర్శకుడు. 1976 ఫిబ్రవరి 27న విడుదలై వెండితెర చిత్రరాజంగా వెలిగిన 'అంతులేని కథ' కహానీ ఇది..

**సరిత (జయప్రద) రాక్షసి..**

**ఆ ఇంట్లో పిల్లల అభిప్రాయం.**

**సరిత గయ్యాలి, పెద్దపులి..**

**ఇది ఇంట్లోని పెద్దల దురభిప్రాయం.**

**తాగుడు, వాగుడు తప్ప మరేం పట్టని**

**అన్న అభిప్రాయం మరింత నీచం.**

**ఇవన్నీ తప్పుడు అభిప్రాయాలే!**

సరిత ఏమిటో.. తనకు తప్ప ఆమెను ప్రేమించిన వాడికీ తెలియదు. ఆకలితో చూసే కళ్లకు ఆడదాని మనసు ఏం తెలుస్తుంది? అందుకే, తన చుట్టూ ఉన్న అడ్డుతెరలను అహంకారంతో ఎదుర్కొంటుంది సరిత. కోపాన్ని కొనితెచ్చుకుని నిప్పుకణికగా మారిన కన్నీటి చుక్క ఆమె. అంతులేని కథ.. బాలచందర్ అపూర్వ సృష్టి. అప్పుడప్పుడే ఆడపిల్లలు ఉన్నత చదువుల కోసం గడపదాటడం మొదలైంది. టైపింగ్ నేర్చుకోవడాలు ప్రారభమైంది. ఉద్యోగాలు చేయడం అలవాటైంది. అలాంటి కాలంలో వచ్చింది అంతులేని కథ. ఇంటి బాధ్యత నెత్తిన పడిన ఓ ఇంతి పోరాటం ఈ సినిమా. అందుకోసం సరిత అనే యువతి చుట్టూ అనుబంధాల ఉచ్చు బిగించేశారు దర్శకుడు. సరిత అందరిలాంటి ఆడపిల్లే. చిన్ని చిన్ని సంతోషాలకే పొంగిపోయేంత అమాయకురాలామె. చెట్టంత అన్న ఉన్నా.. బండెడు సంసారాన్ని భుజాన మోస్తుంటుంది. తన పెళ్లాం, పిల్లల బాగోగులు చూస్తున్న చెల్లిని ఆ అన్న బజారుమనిషి అనేస్తాడు. 'బాధ్యతలు తీసుకో.. నువ్వు గీసిన గీత దాటన'ంటుంది సరిత. తనను నిందించినా.. ఇంటి పెత్తనంలో ఆడవారి మాట ఇక చెల్లదన్న అన్నకు బాధ్యత గుర్తొచ్చిందని మురిసిపోతుంది. మర్నాడు సాయంత్రానికి తాగి వచ్చిన అన్నను చూసి తన తలరాత ఇంతేనని బాధపడుతుంది. మళ్లీ ఇంటికి వస్తున్నానంటూ నాన్న రాసిన జాబు చూసి ఉబ్బితబ్బిబ్బవుతుంది. ఇక తనకు ఉద్యోగం చేయాల్సిన పని లేదని నలుగురికీ చెప్పుకొంటుంది. ఎప్పుడూ సిద్ధంగా ఉండే రాజీనామా పత్రం ఇన్నాళ్లకు ఉపయోగపడుతుందని సంబరపడుతుంది. అపారమైన సంపద (జ్ఞానం, భక్తి)తో సన్యాసిగా వచ్చిన తండ్రిని చూడగానే ఈ బాధ్యతలు తప్పవని మళ్లీ పరిస్థితులతో రాజీ పడిపోతుంది. సరిత.. బాలచందర్ ఊహల్లో నుంచి పుట్టిన వనిత. అందులో ఆయన జయప్రదను ఎలా ఊహించుకున్నారో గాని.. ఈ




సినిమాతో ఆమెకు స్టార్‌డమ్ వచ్చేసింది. సరిత క్యారెక్టర్ చేయాలని బాలచందర్ అడిగినపుడు జయప్రద ఆశ్చర్యపోయిందట. అంత సీరియస్ రోల్ చేయగలనా అని సందేహ పడిందట. ఎందరి జీవితాలనో మార్చే పాత్రను బాలచందర్ తనకిచ్చారని సినిమా రిలీజయ్యాక కానీ ఆమెకు అర్థం కాలేదు. ఇండస్ట్రీకి వచ్చిన రెండేళ్లలోనే జయప్రద గొప్పనటిగా స్థిరపడేలా చేసింది అంతులేని కథ. తొలిపరిచయంగా వచ్చిన రజనీకాంత్ ఏ పట్టింపూ లేనివాడిగా, చివర్లో బాధ్యతలెరిగిన అన్నగా అద్భుతంగా మెప్పించాడు. తనలో ఎంత సత్తా ఉందో 'దేవుడే ఇచ్చాడు..'పాటలో చూపించేశాడు. వికటకవి గోపాల్‌గా అందరి మన్ననలు అందుకున్న నారాయణరావుకు ఇదే తొలిసినిమా. 1974లో వచ్చిన తమిళ అంతులేని కథలో కమలహాసన్ పోషించిన పాత్రను తెలుగులో నారాయణరావు పండించాడు. 'తాళికట్టు శుభవేళ..' అంటూ ఇప్పటికీ వినిపిస్తూ, కనిపిస్తూనే ఉన్నాడు. అతిథి పాత్రలో కమలహాసన్ అలా మెరిసిపోతారు. సినిమాలో ఫట్‌ఫట్‌లాడించిన చంద్ర పాత్ర ఆ తర్వాత ఫటాఫట్ జయలక్ష్మిగా ఇండస్ట్రీలో ఓ వెలుగు వెలిగింది. వీరందరితో బాలచందర్ మధ్యతరగతి మహాభారతాన్ని తెరమీద ఆవిష్కరించారు. సాధారణంగా బాధ్యతలు తీరేకొద్దీ మనసు తేలికవుతుంది. కానీ, మనిషి మదిని, ఆ మనసు వ్యథని చూపించడంలో బాలచందర్ ఎవరికీ అంతుపట్టని పంథాను అనుసరిస్తారు. అందుకే ఒక్కోబాధ్యత తీరేకొద్దీ సరిత హృదయం మరింత బరువెక్కేలా చూపించారు. తాను ప్రేమించిన వాడికి (ప్రసాద్ బాబు) విధవరాలైన చెల్లెలిని కట్టబెడుతుంది. మంచివాడిగా మారిన అన్న ఇంటిని చూసుకుంటాడనే ధైర్యంతో సరిత పెళ్లికి సిద్ధపడుతుంది. ఇంతలోనే ఆ అన్న శాశ్వతంగా దూరమయ్యాడని తెలిసి. మళ్లీ ఇంటి పెద్దగా నిలబడాలనుకుంటుంది. అందుకే తనను పెళ్లి చేసుకోవాలని అనుకున్న బాస్



(కమలహాసన్)కు మరో చెల్లిని ఇచ్చి కల్యాణం జరిపిస్తుంది. ఇదీ సరిత అంతులేని కథ! సినిమాలో మొదటి సీన్‌లో లాగే.. పతాక సన్నివేశంలోనూ సరిత తన గదిలో ముస్తాబవుతుంటుంది. ఆమె తల్లి సరితకు టిఫిన్ బాక్స్ సిద్ధం చేసేసి.. బియ్యం చెరుగుతూ ఉంటుంది. గుడ్డి తమ్ముడు బట్టలు ఉతుక్కుంటూ ఉంటాడు. అన్న కొడుకు పుస్తకాలకు అట్టలు వేసుకుంటూ ఉంటాడు. అన్న కూతురు కూరగాయలు కోస్తూ ఉంటుంది. విధవగా మారిన వదిన మెషిన్ మీద బట్టలు కుడుతూ ఉంటుంది. సరిత బాక్స్ తీసుకుని 'నేను ఆఫీస్‌కు వెళ్లొస్తానమ్మా' అంటూ మళ్లీ తన అంతులేని ప్రయాణం మొదలుపెడుతుంది. మొదటి సీన్లో సరిత అలా గడప దాటగానే 'పెద్దపులి వెళ్లిపోయిందం'టూ ఇలా అందరూ ఊపిరిపీల్చుకుంటారు. చివరలో ఆ సన్నివేశం ఉండదు. అంతులేని కథ వచ్చి 50 ఏళ్లు దాటింది. ఆనాడు సరితకున్నన్ని కష్టాలు ఈనాడు కొందరికి ఉండకపోవచ్చు. ఆమెకన్నా ఎక్కువ కష్టాలతో పోరాడుతున్న వాళ్లూ ఉండొచ్చు.

ఇందులో సరిత కథను మధ్యలోనే వదిలేసినట్టు కనిపిస్తుండొచ్చు. కానీ, ఎలాంటి సమస్యలున్నా సరితలాంటి వ్యక్తిత్వం ఉంటే చాలు ఆమె ఆత్మాభిమానం, తెచ్చిపెట్టుకున్న అహంకారం నేటి వనిత అనుసరించదగ్గదే. సరిత కథలో బాలచందర్ చూపించిన సూక్ష్మమూ ఇదే.

అన్నీ హిట్సే..

కళ్లలో ఉన్నదేదో కన్నులకే తెలుసు
దేవుడే ఇచ్చాడు వీధి ఒకటి
తాళికట్టు శుభవేళ..
ఊగుతున్నది నీ ఇంట ఉయ్యాల
అరె ఏమిటి లోకం పలుకాకుల లోకం

అన్నీ హిట్ సాంగ్సే. అన్నీ ఆత్రేయ రాసినవే. ఈ సినిమాకు పాటలే కాదు.. మాటలు కూడా ఆయనే రాశారు. సంగీతం ఎమ్మెస్ విశ్వనాథన్ సమకూర్చారు.

# వంటింటి చిట్కాలే 'యానిమల్' బ్యూటీ త్రిప్తి దిమ్రి సౌందర్య రహస్యం

సినిమా ప్రపంచంలోకి గాలివాటంలా వచ్చి, తన నటనతో స్టార్? హీరోయిన్?గా మారిపోయింది హాట్? బ్యూటీ. ఒక వైపు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంటూనే, మరోవైపు తన సహజ సిద్ధమైన అందంతో అభిమానులను మంత్రముగ్ధులను చేస్తోంది. కెమెరా ముందు ఎంత గ్లామరస్‌గా కనిపిస్తుందో, నిజ జీవితంలో అంత సింపుల్‌గా ఉండటానికే ఆమె మొగ్గు చూపుతుంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన సౌందర్య రహస్యాలను, జీవనశైలిని పంచుకున్న విశేషాలేంటో తెలుసుకుందాం. ఆమె ఒకప్పుడు కేవలం మోడల్, కానీ 'యానిమల్' సినిమా తర్వాత ఒక్కసారిగా దేశవ్యాప్తంగా సెన్సేషన్ సృష్టించింది. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ చూసి కుర్రకారు ఫిదా అయిపోయారు. ఇంత అందంగా ఉండటానికి ఆమె వేల రూపాయల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడుతుందని అందరూ అనుకుంటారు. కానీ ఆమె మాత్రం "అందం అంటే ఖరీదైన వస్తువుల్లో లేదు, మనం తీసుకునే జాగ్రత్తల్లో ఉంది" అని చెబుతోంది. తన చర్మ సౌందర్యం కోసం అనాదిగా వస్తున్న మన భారతీయ పద్ధతులనే నమ్ముతున్న ఆ సెన్సేషనల్ బ్యూటీ మరెవరో కాదు.. త్రిప్తి దిమ్రి. చాలా మంది హీరోయిన్లు గంటల తరబడి స్కిన్ కేర్ కోసం సమయం కేటాయిస్తుంటే, త్రిప్తి మాత్రం చాలా సింపుల్ పద్ధతులను పాటిస్తుంది. ఆమె ఉదయం నిద్రలేవగానే ముఖాన్ని శుభ్రం చేసుకుని, అప్పుడప్పుడు విటమిన్-సి సీరమ్ వాడుతుంది. ఆ తర్వాత తేలికపాటి మాయిశ్చరైజర్, సన్ స్క్రీన్ రాసుకోవడం ఆమెకు అలవాటు. ముఖ్యంగా తన టీ-జోన్ (నుదురు, ముక్కు భాగం) జిడ్డుగా మారకుండా ఉండేందుకు తక్కువ ఆయిలీగా ఉండే ప్రొడక్ట్స్ ఎంచుకుంటుంది.

**బామ్మ కాలం నాటి చిట్కాలు..**

ఆధునిక సౌందర్య సాధనాల కంటే త్రిప్తికి వంటింటి చిట్కాలంటేనే ఎక్కువ మక్కువ. జుట్టు సంరక్షణ కోసం ఆమె ఆమ్లా (ఉసిరి), రీటా, షికాకాయ్ వంటి సహజ సిద్ధమైన వస్తువులనే వాడుతుంది. అలాగే చర్మం మెరిసిపోవడానికి శనగపిండి, పెరుగు, పసుపు కలిపిన మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌గా ఉపయోగిస్తుంది. ముఖ్యంగా వాతావరణం మారినప్పుడు చర్మం పొడిబారకుండా



ఉండటానికి ఈ సహజ పద్ధతులే తనకు ఎంతో సహాయపడతాయని ఆమె వెల్లడించింది. అందం కేవలం బయట కనిపించే అలంకరణలోనే కాదు, మనం తీసుకునే ఆహారం, చేసే వ్యాయామంపై కూడా ఆధారపడి ఉంటుందని త్రిప్తి నమ్ముతుంది. ఆమె క్రమం తప్పకుండా పైలేట్స్ వ్యాయామాలు చేస్తుంది. ఆహారం విషయంలో ఆమె మరీ కఠినంగా ఉండదు. తనకు నచ్చిన పదార్థాలను తింటూనే, పోషక విలువలు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. శరీరంలో తేమ తగ్గకుండా ఉండేందుకు నీళ్లు ఎక్కువగా తాగుతుంది.

**నిజమైన అందం అంటే..**

త్రిప్తి దిమ్రి దృష్టిలో నిజమైన అందం అంటే తనను తాను ఉన్నది ఉన్నట్లుగా అంగీకరించడమే. "ఆత్మవిశ్వాసం, నిజాయితీ అనేవి మనిషికి అసలైన అందాన్ని ఇస్తాయి. బయట కనిపించే రూపం కంటే మన అంతర్గత ప్రశాంతతే ముఖ్యం" అని ఆమె ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చింది. రాత్రి పడుకునే ముందు మేకప్ మొత్తం తీసేసి, ముఖాన్ని శుభ్రంగా కడుక్కుని మాయిశ్చరైజర్ రాసుకోవడం తన దినచర్యలో ముఖ్య భాగమని ఆమె వివరించింది. స్టార్ హీరోయిన్?గా ఎదిగినా, త్రిప్తి దిమ్రి తన మూలాలను మర్చిపోకుండా సంప్రదాయ పద్ధతులను పాటించడం నిజంగా అభినందనీయం. ఆమె చెప్పిన ఈ సింపుల్ చిట్కాలు నేటి తరం యువతకు ఎంతో ఉపయోగపడతాయి.

# ఎవరి రూట్లోకి ఎవరొచ్చినట్లు?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో భారీ యాక్షన్ థ్రిల్లర్ -స్పిరిట్- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. అయితే ఈ సినిమా షూటింగ్ తో పాటే ప్రభాస్ మరో రెండు సినిమాల షూటింగ్ కూడా పూర్తి చేస్తున్నాడు. -ఫౌజీ- తో పాటు -కల్కి 2- కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. అయితే ఇక్కడ ఓ కండీషన్ గుర్తు చేసుకోవాలి. -స్పిరిట్- మొదలైతే? ఆ సినిమా పూర్తయ్యే వరకూ ప్రభాస్ మరో సినిమా చేయడానికి వీలు లేదు. ఇది దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కండీషన్ గా వైరల్ అయింది. హీటెక్కిస్తోన్న సంక్రాంతి టైటిల్స్! ~ాంజవతీఅంవఎవత్ ప్రభాస్ ఫోకస్ డైవర్ట్ కాకుండా ఉండాలంటే? మరో సినిమా చేయకూడదు. ఒకేసారి రెండు..మూడు సినిమా షూటింగ్ లకు హాజరైతే తన సినిమా పాత్రపై వంద శాతం ఎఫెర్ట్ పెట్టలేరు అన్నది వంగా అభిప్రాయం. ఈ నేపథ్యంలోనే ప్రభాస్ ను కండీషన్ కు ఒప్పించినట్లు వార్తలొచ్చాయి. ఈ విషయంలో ప్రభాస్ కూడా అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఎలాంటి ప్రచారం జరగలేదు. వంగా కండీషన్ కు లోబడే పని చేస్తానన్నట్లు వెలుగులోకి వచ్చింది. కానీ ప్రస్తుతం సన్నివేశం మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తుంది. -స్పిరిట్- షూటింగ్ తో పాటు -ఫౌజీ- షూటింగ్ కూడా డార్లింగ్ హాజరవుతన్నాడు. దేవుడి బట్టల్లో ఉంటే అలా అడుగుతారా?.. రేణు దేశాయ్ ఫైర్ -ఫౌజీ- ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో ఇప్పుడా చిత్రాన్ని హోల్డ్ లో పెడితే రిలీజ్ ఇంకా ఆలస్య మవుతుంది? అన్న కారణంతో ప్రభాస్ వంగాను కన్విన్స్ చేసినట్లు తెలుస్తోంది. -స్పిరిట్- షూటింగ్ ఇప్పటికిప్పుడు పూర్తి చేసేది కాదు. సందీప్ కూడా వేగంగా పూర్తిచేసే దర్శకుడు కాదు. అతడి సినిమా షూటింగ్ కూడా నెమ్మదిగా సాగుతుంది. తొలి సినిమా -అర్జున్ రెడ్డి- షూటింగ్ విషయంలో ఆర్థిక విషయాలు కారణంగా కొంత జాప్యం జరిగింది. కానీ ఆ తర్వాత తెరకెక్కించిన -యానిమల్- షూటింగ్ కూడా పూర్తవ్వడానికి చాలా సమయం పెట్టింది. ~ాశ్రీంశీ =ఘు - డ్రాగన్ టీమ్ ప్లాన్ మామూలుగా లేదుగా! ఈ ప్రాజెక్ట్ కు ఎలాంటి బడ్జెట్ సమస్యలు లేవు. కానీ సందీప్ అనుకున్న విధంగా ఔట్ పుట్ రావాలంటే కంగారుగా చుట్టేయడం కంటే నిదానంగా పూర్తి చేయడమే ఉత్తమంగా భావించి ముందుకెళ్లారు. తాజాగా -స్పిరిట్- విషయంలో కూడా సందీప్ ఎంత మాత్రం కంగారు పడటం లేదు. మొత్తానికి సందీప్ రెడ్డే డార్లింగ్ రూట్లోకి వచ్చినట్లు తెలుస్తోంది.-కల్కి 2- షూటింగ్ కూడా త్వరలోనే మొదలవుతుంది. దర్శకుడు నాగ్ అశ్విన్ సర్వం సిద్ధం చేసుకుని రెడీగా ఉన్నాడు. -ఫౌజీ- షూటింగ్ పూర్తయిన అనంతరం -కల్కి 2- మొదలు కానుంది.

# వివేక్ ఒబేరాయ్ లుక్ అరాచకం! 'స్పిరిట్' విలన్ పక్కన ఉన్న మిస్టరీ గర్ల్ ఎవరు?

రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా.. ఈ రెండు పేర్లు కలిస్తేనే బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు మొదలవుతాయి. వీరిద్దరి కలయికలో రాబోతున్న హై వోల్టేజ్ యాక్షన్ డ్రామా కోసం యావత్ దేశం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుండి వెలువడిన ఒక అప్డేట్ నెట్టింట మంటలు రేపుతోంది. హీరో లుక్ కంటే విలన్ లుక్ తోనే గూస్‌బంప్స్ తెప్పిస్తున్న ఈ సినిమాలో, ఒక కొత్త భామ ఎంట్రీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆయన ఒక పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్.. కానీ జైలు గోడల మధ్య కనిపిస్తాడు. ఆయన బాడీ లాంగ్వేజ్ ఒక సునామీలా ఉంటుంది. అలాంటి హీరోను ఢీకొట్టే విలన్ కూడా అంతే పవర్‌ఫుల్‌గా ఉండాలి కదా! అందుకే బాలీవుడ్ మాస్ విలన్ వివేక్ ఒబేరాయ్‌ను రంగంలోకి దింపారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. తాజాగా విడుదలైన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే అందరి దృష్టి వివేక్ ఒబేరాయ్ పక్కన ఉన్న ఒక కొత్త అమ్మాయిపై పడింది. ఒక్క పోస్టర్‌తోనే అందరినీ ఆకర్షించిన ఆ భామ ఎవరు? ఆమె నేపథ్యం ఏంటి? అనేది ఇప్పుడు హాట్ టాపిక్. ఆ పవర్ ఫుల్ ప్రాజెక్ట్ ప్రభాస్? అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'స్పిరిట్'.

**బాడ్ హ్యాబిట్..**

"వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్" అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఒబేరాయ్ ఊహించని రేంజ్ లో కనిపిస్తున్నారు. నోట్లో సిగార్‌తో, కళ్లలో క్రూరత్వంతో ఆయన ఒక పక్కా మాఫియా డాన్ పాత్రలో నటిస్తున్నట్లు అర్థమవుతోంది. గతంలో 'రక్త చరిత్ర' వంటి సినిమాల్లో తన నటనతో భయపెట్టిన వివేక్, ఇప్పుడు ప్రభాస్ ను ఎదుర్కొనే పవర్ ఫుల్ విలన్ గా సరికొత్త అవతారంలో మెరవబోతున్నారు.

**ఎవరీ ఐశ్వర్య దేశాయ్?**

వివేక్ పక్కన గ్లామరస్‌గా కనిపిస్తున్న ఆ యువతి పేరు ఐశ్వర్య దేశాయ్. ఈమె అమెరికాలోని మేరీల్యాండ్ యూనివర్సిటీ నుండి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ హిట్ సినిమా 'గల్లీ బాయ్'లో చిన్న పాత్రలో కనిపించిన ఐశ్వర్య, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిలిం ద్వారా ఉత్తమ సహాయ నటిగా అవార్డు అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' సినిమాతో టాలీవుడ్‌లోకి ఘనంగా అడుగుపెడుతున్నారు. పోస్టర్‌లో ఆమెను విలన్ పక్కన చూపించడాన్ని బట్టి,




కథలో ఆమె పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటివరకు చూడని విధంగా ఒక పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. మాఫియా బ్యాక్ డ్రాప్ తో పాటు బలమైన పోలీస్ డ్రామా ఇందులో ఉండబోతోంది. 'యానిమల్' బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్ గా నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, సీనియర్ నటి కాంచన కీలక పాత్రలు పోషిస్తున్నారు. టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంస్థలు అత్యంత భారీ వ్యయంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

**ప్రపంచవ్యాప్తంగా రిలీజ్..**

పాన్ ఇండియా సినిమాగా మాత్రమే కాకుండా, 'స్పిరిట్' ప్రపంచవ్యాప్తంగా పలు విదేశీ భాషల్లో కూడా విడుదల కాబోతోంది. తెలుగు, హిందీతో పాటు చైనీస్, కొరియన్ భాషల్లో కూడా వచ్చే ఏడాది మార్చి 5న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. సందీప్ రెడ్డి వంగా మార్కు హింస, ప్రభాస్ మార్కు మాస్ ఎలిమెంట్స్ తో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి. విలన్ పోస్టర్ తోనే అంచనాలను ఆకాశానికి తీసుకెళ్లిన 'స్పిరిట్', కచ్చితంగా ప్రభాస్ కెరీర్ లో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అభిమానులు నమ్ముతున్నారు.